REGD. NO. M. 3152 ప్రతి 3 అణాలు ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 19
★
11—5—51
శుక్రవారం

వ్యవస్థాపక ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# జిల్లా, తాలూకా కాంగ్రెస్ ఎన్నిక

## ఎన్నికలు ప్రత్యేకోద్యోగుల పర్యవేక్షణక్రింద జరుగుతవా?

★★★ మా విజయవాడ విలేకరి ★★★

జిల్లా, తాలూకా కాంగ్రెసు ఎన్నికలు జరపవల్సిన సమయం సమీపిస్తున్నది. జిల్లా తాలూకా కాంగ్రెసు సభ్యులను ఎన్నుకోవల్సినది కూడా యిదివరకు ఎన్నుకోబడిన పంచాయితీదార్లేనని 'జమీన్ రైతు' పాఠకులకుజ్ఞాపకం చేయనవసరంలేదు.

రంగా ప్రకాశంగార్లు ప్రత్యేకంగా ప్రజాపార్టీ పేరుతో క్రొత్త రాజకీయపార్టీ స్థాపించుకొని, కాంగ్రెసునుండి చీలిఉండకపోతే యీ ఎన్నికలవాతావరణం యింకోవిధంగావుండేది. కాంగ్రెసులోనే మంత్రివర్గ వ్యతిరేకపక్షంగా వుండే సందర్భంలో అధ్యక్షుడు సంజీవరెడ్డిగారు, కార్యదర్శి అల్లూరి ఏవిధంగా ప్రవర్తిస్తారన్నది తేలికగా ఊహించుకోవచ్చు. కాని నేడు వాతావరణం పూర్తిగా మార్పుచెందింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికలో రంగాగారిని బలపరచినవారంతా కాంగ్రెసునుండి బయటకురాలేదు. సుమారు 35 మంది సభ్యులు అలాగవున్నట్టు కనపడుతుంది. ముఖ్యంగా రంగాగారి పేరును ప్రతిపాదించి బలపరచినటువంటి నారాయణరావు, లోకిరెడ్డిగార్లు మద్రాసు సమావేశానికి హాజరుకావడమేకాక లోకిరెడ్డిగారు అఖిలభారత కాంగ్రెసు సభ్యత్వమునకు ఎన్నుకోబడుటకు ప్రయత్నించారంటే రంగాగారిని బలపరచినవారంతా కాంగ్రెసునుండి బయటకు వచ్చేయడానికి సిద్ధంగాలేరన్నమాట స్పష్టం. తిమ్మయ్య శెట్టి, కాకాని వెంకటరత్నంగార్లు కార్యవర్గ సభ్యత్వమును అంగీకరించారన్నా అదే అర్థం. ఈవిధంగానే మిగతా 30 మందినన్నమాట. వీరిలో కొందరు ఆషామాషీ రాజకీయవేత్తలావున్నారు; ప్రజలతో సన్నిహిత సంబంధంకలవారులూ, నాయకులూవున్నారు. ఈ రెండవ తరగతివారు తమతోకూడా కాంగ్రెసునుండి చీలిపోయి, ప్రజాపార్టీలో చేరకపోయినందుకు ప్రజాపార్టీ వాదులు, నాయకులచే విమర్శింపబడుతున్నారుకూడా. కాంగ్రెసులోనేవుంటామని నిర్ణయించుకొని "ద్రోహం" చేసినారనే కారణంపై.

పోతే యింతవరకు ఆంధ్రప్రదేశ కార్యవర్గ నిర్మాణంలో తప్ప వివేకవిధానం మాటేరాష్ట్ర కాంగ్రెసు వర్గీయులపట్ల నిర్దిష్టమైనట్లు కనపడదు. కళా వెంకటరావు, సంజీవరెడ్డిగారి యీ విషయంలో నిశ్చిత ధోరణికి వచ్చేరా అనేదే ప్రశ్న. లేక ఎప్పటికెప్పుడే ప్రస్తుతమో అప్పటికా మాటలాడి తప్పించుకొని తిరిగి ధన్యత్వమును పొందాలనుకుంటున్నారా?

ప్రజాపార్టీ నిర్మాణమతో ఇటువంటి ఉపద్రవకేంద్రాలు నాగబదనే మంత్రివర్గీయులలో ప్రబుద్ధులు కొందరు ఊహిస్తూనే వున్నారు. అసలు కాంగ్రెసునుండి రంగా ప్రకాశంగారలు వెళ్లిపోయినందుకు నిజంగా విచారించి, వ్యథ పొందినవారు వారే. ఎందుకంటే మంత్రివర్గీయనాయకుల వద్దకు వెళ్లి ఆపని, యీపని చేయమని, చేయకపోతే రంగాగారి వర్గములోచేరి పోతామని బెదరిస్తూపనులు చేయించుకుంటూ వచ్చారట. ఈనాడు ప్రకాశం రంగాగార్లు బయటకు పోవడంమూలంగా వారిచేతిలోగల యీబ్రహ్మాస్త్రాన్ని నిష్ప్రయోజనం చేసేసారు. అందుకేవారు వ్యథ పొందినది.

రంగా, ప్రకాశం వర్గీయంగా వ్యవహరిస్తూ ప్రజాపార్టీలో చేరకుండా కాంగ్రెసులోనే వుండదల్చుకున్న వారిపైకూడా వీరికి— యీ పక్షీయులకు—కడుపుమంటే. అందుకే గ్రామాలకు పోయినప్పుడు వీరంతా ప్రజాపార్టీలో చేరక రంగా ప్రకాశంగార్లను ద్రోహంచేసి కాంగ్రెసులోనే వుండిపోయారు పదవుల కోసం అంటున్నారు. అంతవరకు ప్రజాపార్టీ ప్రచారానికి దోహదంచేస్తున్నారు. అటు తమ నాయకులవద్దకు, సోదర అనుచరవర్గం దగ్గరకు వెళ్లి వార్లు తమపంథాయే మార్చుకోలేదు. మంత్రివర్గమునకు, ప్రదేశ్ కాంగ్రెసుకు వ్యతిరేకమేనని పితూరిచేస్తూవున్నారు, ఎందుకంటే కాంగ్రెసులో తమకేనని ఊరేగవచ్చునని.

ఈ సందర్భంలో ఏకైకవర్గ పక్షమైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసునాయకులు సంజీవరెడ్డి, కళా మొదలగువారు అవలంబించబోయే విధానము ఎలాటిది? పూర్తిగా పూర్వపు మంత్రివర్గీయుల ప్రాబల్యంతోనే కాంగ్రెసును నడపదల్చుకున్నారా? జిల్లా, తాలూకా కాంగ్రెసు ఎన్నికలు జరగబోయే యీ సమయాన ఏ. పి. సి. సి. నాయకుల ధోరణి నిర్ణయంకావడం ముఖ్యం. అధ్యక్షుని ఎన్నికై నెలరోజులైనా యీ విషయము నిర్ణయం కాకపోవడానికి కారణం కార్యవర్గపుఎన్నిక వాయిదా పడడం, తర్వాత అఖిలభారత కాంగ్రెసు సమావేశము. కాని ఇంక యీ విషయంలో ఏమీ ఆలస్యము జరగకూడదు.

జిల్లా, తాలూకా అధీనసంఘాలకు రద్దుపరచి, ఎన్నికలకు ప్రత్యేకోద్యోగులను నియమిస్తారనే ఒకవార్త చలామణిలోవుంది. అఖిలభారత కాంగ్రెసు సంఘం కూడా యీ విధానమును సూచిస్తుందంటున్నారుకూడా.

ఇదే నిజమయితే ఏ వర్గము తమ చేతులలోనికివచ్చిన పెత్తనాన్ని కాంగ్రెసుమను సంస్థపైనా బలపరచడానికిలయులు దుర్వినియోగం చేసినట్లే కాగలదు. రంగాగారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా వుంటున్నంతకాలంజిల్లా, తాలూకా కాంగ్రెసు ఎన్నికలలో రాష్ట్ర కాంగ్రెసు పెత్తనంచేయకూడదని, విచారణార్థకారిగా మాత్రమే వుండాలని వాదించే కళా వర్గంవారు, నేడు అందుకుభిన్నంగా ప్రత్యేక ఎన్నికోద్యోగుల ఆధ్వర్యాన జరుపుతారా? రంగా, ప్రకాశంగార్ల భక్తులు కాంగ్రెసులోనే వుండేపక్షంలో వారిని దెబ్బతీయడంకోసమేనైనా యీవిధానం అవలంభిస్తే సమర్థించడానికి వీలులేదంటే, యీనాడు మెజారిటీలోనున్న తాము ఆ విధానమును అవలంబించడం ఏ విధంగా అంగీకారయోగ్యం కాగలదు?

యథాతథంగా రేపు జరగబోయే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు కాంగ్రెసు సంస్థపేరు, గాంధీగారి పేరుమాత్రమే చెప్పుకొని గెలిచే అవకాశాలు చాలాతక్కువ. కాంగ్రెస్ టిక్కెట్టుతో వ్యక్తిత్వంకూడా గణనకు వచ్చే రోజులువచ్చాయి. ఈ పరిస్థితుల్లో పైనాయకులలో వున్న కాంగ్రెసువాదులనుకూడా కూడగట్టుకొని గాలవల్సిన అవసరాన్ని ఆంధ్ర కాంగ్రెసు నాయకులు గుర్తించాలి. కార్యవర్గ నిర్మాణములో అవలంభించిన విధానము యీ ప్రయత్నానికి తొలిమెట్టుగా భావించవల్సినట్టయితే సంతోషించవల్సినదే. అధ్యక్షుని ఎన్నికకు పూర్వమువుండే మనస్తత్వాలు తమ అనుచరులుకూడా మార్చుకొనేట్టుచేయాలికూడా. ఆ విధంగా కానిచో జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థుల గెలుపు ప్రశ్నార్థకంగా తయారౌతుంది. అంతేకాక, నేడు మిగిలివున్న రంగా ప్రకాశం వర్గీయులుకూడా కాంగ్రెసునుండి చీలిపోగల అవకాశాలు కనపడుతున్నాయి.

కళా—సంజీవరెడ్డిగార్లు యీ క్రొత్త రాజకీయ పరిస్థితులను కాంగ్రెసును బలపరచడానికి ఉపయోగించుకొని రాజకీయజ్ఞత ప్రకటిస్తారా లేక స్వవినాశకరమైన పంథా నవలంబిస్తారా అనేది వారిచర్యలే నిర్ణయించాలి.

జమీన్ రైతు

ఆకర్షణీయమైన అచ్చు!

* ఆకర్షణీయమైన పనితనం
* సరసమైన చార్జీలు
* అవసరానికి అందుబాటు

పెళ్లిపత్రికలు - ఆహ్వానాలు - లెటర్ హెడ్డులు, అన్నిరకాల అచ్చుపనులు - చిన్నవి పెద్దవి ఇంగ్లీషు — తెలుగులలో చేయబడును.

జమీన్ రైతు పవర్ ప్రెస్
తిప్పరాజువారివీధి * నెల్లూరు

# ఇండోచైనాలో ముందున్నది ముసళ్ల పండగ !

## రోగం ఒకటైతే, మందొకటి వేస్తున్నది అమెరికా : ఇండోచైనాలో చైనా ప్రత్యక్ష ప్రవేశమా ?

## వినదగిన విషయాలు

# ★ మూడో ప్రపంచయుద్ధం బాల్కన్లలోనా ? ★

## హంగరీ, రుమేనియా, బల్గేరియాలలో అపారంగా సైనిక నిర్మాణం సాగిపోతోంది

## యు. పి. జమీందారీ రద్దుచట్టం చెల్లుతుంది!

